31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 23 డిసెంబర్ 2025


# గ్రామీణ ప్రాంతాల్లో గాయత్రి సేవలు అభినందనీయం

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 22:** గ్రామీణ ప్రాంతాల్లో గాయత్రి బ్యాంక్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.కొడిమ్యాల మండల కేంద్రం లో గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు శాఖ ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక బ్యాంకు సేవలందిస్తున్న గాయత్రి అర్బన్ బ్యాంక్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి



సి హెచ్. మనోజ్ కుమార్, జగిత్యాల ఆర్డీవో పి. మధుసూదన్, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఏం పి డి వో స్వరూప, గాయత్రి అర్బన్ బ్యాంకు సి ఈ వో వనమాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు



## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 22 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత





## రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 22 :** రాష్ట్రంలో గ్రామాల్లో మౌళిక సదుపాయాల్లతోపాటు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాదాన్యత కల్పించనున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ తెలిపారు. వెల్గటూర్ ఉమ్మడి మండలం లోనే అత్యధిక మెజా రిటీ తో విజయం సాధించిన కొత్తపేట నూతన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి పాల్గొని శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నూత నంగా ఎన్నుకోబడిన సర్పంచు లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి పారదర్శకంగా తమ విధులు నిర్వహించి,బాధ్యతాయుతంగా పాలనకొనసాగించాలనికోరారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి గ్రామా ల సమగ్ర అభివృద్ధిసాధనదిశగా ముందుకెలుతున్నారని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధికి అవస రమైన నిధులు, పథకాలను ప్రభుత్వం ద్వారా సమకూర్చడం త్రాగునీరు, విద్యుత్, రహదారు లు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధిదీ పాలు వంటి మౌళిక సదుపాయా లకుప్రాదాన్యతకల్పిస్తామన్నారు.అదేవిధ ంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్థులందరికీ అందేలా సర్పంచ్‌లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని యువత, మహిళ లు, రైతులు ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని కోరారు. తమ గ్రామాలను ఆదర్శగ్రామా లుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతి నిధులు,అధికారులు, గ్రామ స్థులు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి అడ్లూరిపిలుపునిచ్చారు. వెల్గటూర్ మండల కేంద్రంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన బంధమీది కవితగోపి, ఉపస ర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, వార్డు సభ్యులు సోమవారం నూతన గ్రామపంచాయితీ కార్యాలయం లో ప్రమాణ స్వీకారం చేశారు. మండలం లోని అన్ని గ్రామాల్లో నూతనంగాగెలిచినసర్పంచులు ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యుల చేత సంబంధిత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం త మ కుర్చీల్లోకొలువుదీరి విదినిర్వాహణ బాధ్యతలు చేపట్టారు.స్థానికప్రజాప్రతినిధులు పార్టీలనాయకులు,అధికారులు,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ ఆలోచనతోనే

# పంచాయతీలకు నేరుగా నిధులు





**-గ్రామాల అభివృద్ధిని ఎవరు ఆపలేరు.**
**-ఉపాధి హామీ పథకం గ్రామాలకు వరం.**
**-ప్రభుత్వ విధి విధానాల కనుగుణంగా పాలన సాగాలి.**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 22 :** పంచాయతీలు కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండ 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీలకు ఢిల్లీ నుండి నేరుగా అభివృద్ధికి నిధులు వచ్చేలా రూపకల్పన చేసింది నాటి ప్రధాని రాజీవ్ గాంధీ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండలంలో అల్లిపూర్, ఉప్పు మడుగు,అయోధ్య, మైతాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నేను లేనిది గ్రామాల అభివృద్ధి ఎక్కడినుండి చేస్తారని అనేటోళ్లు ఉన్నారని, మీ ఓట్లప్పుడు అడ్డుగా తిరిగారని పరోక్షంగా ఆరోపించారు.గ్రామపంచాయతీ

- 2లో

# భరోసా కేంద్రాల సేవలు భేష్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22 :** కరీంనగర్ జిల్లాలో భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు.పోలీసు శాఖ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రేకుర్తి- కొత్తపల్లి రోడ్డులో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సైబర్ క్రైమ్, మాధక ద్రవ్యాలు, పిల్లలు, మహిళలపై వేధింపులు వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణకు, వేధింపులకు గురైన సమయంలో ఆదరణకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. భరోసా కేంద్రాల్లో వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నందున బాధితుల్లో ధైర్యాన్ని నింపుతాయని అన్నారు. కరీంనగర్ భరోసా కేంద్రంలో కేసులు తక్కువగా నమోదవడం మంచి విషయమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రం ఎన్నో మైలురాళ్లను దాటిందని తెలిపారు. అనేక కేసుల్లో మహిళలకు చిన్నారులకు అండగా నిలిచి బాధితుల్లో ధైర్యాన్ని నింపిందని అన్నారు. బాధితులకు వైద్య, న్యాయ సహాయం అందించడం కౌన్సిలింగ్ ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపి జీవితంలో ముందడుగు వేసేందుకు సహకరించడం భరోసా కేంద్రం ద్వారా సాధ్యమైందని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు లైంగిక వేధింపులు, హింసకు గురైన సందర్భంలో బాధితులకు ఒకే చోట-

2లో

## ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ కిట్స్ పంపిణీ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22 :** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా కరీంనగర్ పట్టణంలో మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్ కిట్లను, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదేశాల మేరకు సోమవారం.. ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో మాజీ కార్పొరేటర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు రాఫీయ సుల్తాన ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులకు పంపిణీ చేశామని రెండవ విడతలో మరిన్ని గ్యాస్ కనెక్షన్ కిట్లను పంపిణీ చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. అశోక్ నగర్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్లా ఆసిమ్, గ్యాస్ కనెక్షన్ పొందిన లబ్ధిదారులు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

### మాధకద్రవ్యాల నిర్మూలనకు

## ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22:** మాధకద్రవ్యాల వాడకం నిర్మూలించేందుకు జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందుర్తిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 22 :** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ సహకారాలతో ఇందుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడానికి తన శక్తి వంచన లేకుండా అలుపెరగని కృషి చేస్తానని గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలిపేందుకు అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని ఇందుర్తి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన చింతపూల నరేందర్ పటేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల సమక్షంలో, రాజకీయ పార్టీల కతీతంగా పంచాయతీ సర్పంచ్ గా నరేందర్ ఉపసర్పంచ్ గా చింతపూల అనిల్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని చేస్తానన్నారు.

# ఆడపిల్లలకు అండగా అభయ హస్తం

**-నరసింహుని పేట గ్రామ సర్పంచ్ తొలి సంతకం**
**-తొలిరోజే ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ సంధి - రాజమణి మల్లారెడ్డి**





**చురకలు విలేఖరి, పెగడపల్లి డిసెంబర్ 22 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నరసింహుని పేట గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన సంధి రాజమణి – మల్లారెడ్డి ఆడపిల్లల కొరకు వినూత్నంగా ఆడపిల్లకు అండగా అభయహస్తం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో జన్మించిన ఆడపిల్లలకు అభయహస్తం పేరుతో ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారు. గ్రామంలో జన్మించి ఆరు సంవత్సరాల వయసు వరకు ఉన్న 20 ఆడపిల్లలకు 5 వేల చొప్పున మండల కేంద్రంలోని కే డి సి సి బ్యాంకు లో ఫిక్సుడ్ డిపాజిట్ చేశారు. గ్రామ సర్పంచిగా పదవిలో ఉన్నంత కాలం వరకు గ్రామంలో జన్మించిన ప్రతి ఆడపిల్లకు 5 వేల చొప్పున కెడిసిసి బ్యాంకులో ఫిక్సుడ్ డిపాజిట్ చేస్తానని ఆడపిల్లకు అభయ హస్తం పేరున గ్రామ సర్పంచ్ సంధి రాజమణి – మల్లారెడ్డి తొలి సంతకం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గుతున్నందున సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్ అయ్యే వారికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధి రాజమణి – మల్లారెడ్డి తెలిపారు. గ్రామ సర్పంచిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే ఈ నిర్ణయాలను తీసు కోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ సంధి రాజమణి– మల్లారెడ్డిని అభినందిస్తున్నారు.

### సర్పంచ్ కొండ రమేష్‌కు శుభాకాంక్షలు

# తెలిపిన 5 గురు ఓడిన అభ్యర్థులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** ఎన్నికల సమయంలోనే మేమంతా ప్రత్యర్థులం.ఎన్నికలు ముగిసాక అందరం గ్రామస్థులమే అని నిరూపించారు గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసి ఓటమి పాలయిన ఐదుగురు అభ్యర్థులు. ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ పదవి జనరల్ కావడంతో ఆ పదవికి 9 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.అందరూ ఎన్నికలలో గెలుపొందడానికి ప్రచారాన్ని ముమ్మరం చేసుకొని పోటీ పడ్డారు.మండలంలోనే తీవ్ర చర్చకు దారి తీసిన గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి జరిగిన పోటీ తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగింది.అభ్యర్థుల్లో కొందరు హేమా హేమా హామీలే కావడంతో తీవ్ర పోటీ నెలకొనగ ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి అభ్యర్థులు ఎన్నో విధాల ప్రయత్నాలు చేశారు. ఎన్నికలు జరిగాక గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ బల పరిచిన కొండ రమేష్ గౌడ్ 33 ఓట్ల మెజారిటీ తో గ్రామ సర్పంచ్ గా విజయం సాధించారు.దీంతో ఓటమి పాలయిన అభ్యర్థుల ఇళ్లలో, కుటుంబంలో,వారికి సహకరించిన వారందరూ విచారంలో మునిగి పోయారు.ఆది ఎన్నికల ఫలితాలు వెలువడిన 17 వ తేదీనుండి 21 వరకు నెలకొన్న పరిస్థితి.సోమవారం జరిగిన సర్పంచ్ ల పదవి ప్రమాణ స్వీకరణ కార్యక్రమము కు తీవ్ర పోటీ ఇచ్చి ఓటమి పాలయిన అభ్యర్థుల గుర్రాల రాజి రెడ్డి,పాతూరి వెంకట్రామ్ రెడ్డి,పెంజర్ల దేవయ్య,దాసరి గణేష్,సాయి ప్రేమ లు పాల్గొని గెలుపొందిన కొండ రమేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు ఓటములు సహజం అని,తాము ఓటమి చెందినా బాధ లేదని,గ్రామ ప్రజల హృదయాల్లో ఉన్నామని తెలుసు కున్నామని, గ్రామాభివృద్ధిలో, ప్రజల సమస్యలు పరిష్కరించుటకు నూతన పాలక వర్గానికి సహకరించి గొల్లపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయుటకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఓడిన అభ్యర్థులు.ఇది కదా గ్రామంలో ఎన్నికల్లోనే ప్రత్యర్థులం,ఎన్నికలయ్యాక మేమంతా ఒక్క ఊరి వారమే అని నిరూపించిన వీరే కదా అందరికీ ఆదర్శం.

### రాజీవ్ గాంధీ ఆలోచనతోనే

# పంచాయతీలకు నేరుగా నిధులు

**మొదటి పేజీ తరువాయి..** అభివృద్ధికి సంబంధించిన నిధులు ప్రత్యక్షంగా కేంద్రం 15 ఆర్థిక నిధులు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నుండి, గ్రామాల అభివృద్ధికి వరం లాంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గ్రామపంచాయతీల అభివృద్ధి జరుగుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాలని, పల్లెలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ పథకం తోనే గ్రామాల్లో హరితహారం,డంపింగ్ యార్డ్,వైకుంఠధామం, సిసి రోడ్లు,మరుగుదొడ్లు,పాఠశాల భవనం నిర్మాణం లాంటి పనులను చేపట్టినట్లు తెలిపారు. గతంలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మక్కల కొనుగోలు చేపట్టామని ఎకరాకు 18 క్వింటాళ్లు సూచించడంతో అధిక దిగుబడితో రైతులు నష్టపోతున్నారని మొక్కజొన్న రైతుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎకరాకు 25 క్వింటాళ్లు మక్కలను కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి కి లేక రాయడంతో ప్రభుత్వం నిర్ణయంతో మక్కలు ఎకరాకు 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మాజీ జెడ్పిటిసి గోపి మాధవి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నూతన సర్పంచులు తలారి నాగమణి రాజేష్,ఏంబారి గౌతమి, కొత్తకొండ రోజా, సిరిపురం లక్ష్మి, బోదాసు చంద్రశేఖర్, ఆకుల అంజయ్య గౌడ్,పరాచ శంకర్, నాయకులు తంగెళ్ల రమేష్, మహిపాల్ రెడ్డి, నరసయ్య, భూమయ్య, అత్తినేని గంగారెడ్డి పాల్గొన్నారు.

### భరోసా కేంద్రాల

# సేవలు భేష్

**మొదటి పేజీ తరువాయి..** వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి వివిధ సేవలను అందించేందుకు కరీంనగర్ భరోసా కేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 47 ఫోక్సో, 13 అత్యాచారం కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధితులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు శిక్షణలు ఇప్పించామని అన్నారు. మహిళలు 18 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికలు ఎవరైనా నేరుగా గాని, పోలీస్ స్టేషన్ ద్వారా భరోసా కేంద్రం సేవలను పొందవచ్చని తెలిపారు.

# ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గాలు

## -సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డుల సభ్యులకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాల్లో ఇటివల గెలుపోందిన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డుల సభ్యుల ను సోమవారం గ్రామ పంచాయతి కార్యలయంలో ప్రమాణ స్వికరం చేశారు.మండలంలోని ములరాంపుర్ గ్రామ సర్పంచ్‌గా కానుగంటీ లాస్య, యామపుర్ సర్పంచ్‌గా కనుక నాగేష్ ,ఫకిర్ కోండాపుర్ సర్పంచ్‌గా తోట రమేష్,బర్దిపుర్ సర్పంచ్‌గా సంఘం అమృత,తిమ్మపుర్ తండ సర్పంచ్‌గా మెగవత్ లత,కేశాపుర్ సర్పంచ్‌గా భోనగిరి స్వాతి ,ఎర్రాపుర్ సర్పంచ్‌గా తోగరి రచన,కోజన్ కోత్తుర్ సర్పంచ్‌గా చల్ల రక్షిత,అమ్మక్కపెట్ సర్పంచ్‌గా కాశిరెడ్డి బస్కార్ రెడ్డి, ఎర్దండి సర్పంచ్ గా కల్లెడ గంగాధర్,ఎర్దండి సర్పంచ్ గా బండి రాజేష్,డబ్బ సర్పంచ్ గా పుప్పాల లక్ష్మీ,వేములకుర్తి సర్పంచ్ గా తరి రామనుజం,ఇబ్రహింపట్నం సర్పంచ్ గా బద్దం గోఫి , వర్షకోండ సర్పంచ్ గా పోనుగంటి వెంకటి,తిమ్మపుర్ సర్పంచ్ గా బస శ్రావణ్,కోమటికోండాపుర్ సర్పంచ్ గా కోప్పెల పద్మజ లతో పాటు, బర్దిపుర్ గ్రామ ఉపసర్పంచ్ గా భింకర్ అఖిల్, ములరాంపుర్ గ్రామ ఉపసర్పంచ్ గా పందిరి నర్సయ్య, వేములకుర్తి గ్రామ ఉపసర్పంచ్ గా బర్మ మల్లయ్య, ఎర్దండీ ఉపసర్పంచ్ గా తెడ్డు రాజరెడ్డి, ఇబ్రహింపట్నం ఉపసర్పంచ్ గా నాంపల్లి రమేష్,ఫకిర్ కోండపుర్ ఉపసర్పంచ్‌గా గుంటి పుష్ప,యామపుర్ ఉపసర్పంచ్‌గా దామెర లావణ్య, కేశాపుర్ ఉపసర్పంచ్‌గా బజన్నోల శ్రీధర్,కోజన్ కోత్తుర్ ఉపసర్పంచ్‌గా మాట శ్రీలత,గోదుర్ ఉపసర్పంచ్‌గా ఓంకారి లక్ష్మణ్, వర్షకోండ ఉపసర్పంచ్ గా తుమ్మల జయ,డబ్బ ఉపసర్పంచ్ గా రాపెల్లీ మహేష్, తిమ్మపుర్ ఉపసర్పంచ్ గా ముక్కెర సతిష్ యాదవ్, అమ్మకపేట్ ఉపసర్పంచ్‌గా మొరుపాక సురేష్, కోమటికోండాపుర్ ఉపసర్పంచ్ గా రెబ్బటీ సాగర్ యాదవ్,ఎర్రాపుర్ ఉపసర్పంచ్ గా మాలవత్ వసంత్ రావు ,తిమ్మపుర్ తండ ఉపసర్పంచ్ గా గుగ్లవత్ శిరిష లతోపాటు అయా గ్రామల వార్డుల సభ్యులను ప్రమాణ స్వీకారం ను పంచాయతీ కార్యదర్శులు చేయింది. మెదటీ సమావేశం నిర్వహించారు. అనతరం పలువురు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారత నారీలకు క్షమాపణ చెప్పాలి

## -బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి
## -తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ డిమాండ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 22 :** భారతదేశంలో స్త్రీలను గౌరవించే సంస్కృతిని కాలరాసిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని,అలాగే యావత్ భారత నారీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ వందల సంవత్స రాలుగా భారతదేశంలో స్త్రీలకు గౌరవం ఇచ్చే గొప్ప సంస్కృతి ఉందని,అలాంటి సంస్కృతిని అవమానించే విధంగా బీహార్ ముఖ్యమంత్రి ఉన్నత పదవిలో ఉండి పబ్లిక్ మీటింగ్‌లో చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని అన్నారు.'బేటీ బచావో్-బేటీ పడావో' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఆచరణలో విఫలమవు తోందని విమర్శించారు.అదేవిధంగా బీజేపీకి చెందిన కొంతమంది నాయకులు కూడా స్త్రీలను అవమా నించే వ్యాఖ్యలు చర్యలు చేస్తూ సోషల్ మీడియాలో వార్తలుగా వస్తుండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీ యాల్లో ఉన్నవారు రాజకీయమే చేయా లని స్త్రీల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. భారతదేశం సర్వమతాల సమ్మేళనమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి మతానికి,వారి ఆచారాలకు స్వేచ్ఛను కల్పించిందని గుర్తు చేశారు.రాజస్థానీ రాజపుత్ స్త్రీల ఆచారాలు,ముస్లిం స్త్రీల హిజాబ్,నఖాబ్ వంటి సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు.అలాంటి దేశంలో ముఖ్య మంత్రి హోదాలో ఉన్న నితీష్ కుమార్ పబ్లిక్ సదస్సులో స్త్రీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం యావత్ భారత నారీ సమాజానికి మాత్రమే కాకుండా సర్వ మానవజాతికే సిగ్గుచేటని తిరుపతి నాయక్ తీవ్రంగా ఖండించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నితీష్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిం చాలని,అలాగే భారతదేశంలోని స్త్రీలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు.

## సాయి జీనియస్ హై స్కూల్లో

# ఘనంగా గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 22 :** పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతంలో గల సాయి జీనియస్ హై స్కూల్లో సోమవారం గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామా నుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన పలు చిత్రాలు, గణిత నమూనాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ జీవన విశేషాలు, గణితశాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన అమూల్యమైన కృషి, సాధించిన గొప్ప విజయాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు కష్టంగా భావించే గణితాన్ని సులభంగా ఎలా నేర్చు కోవాలి, గణిత సిద్ధాంతాలపై అవగాహనను ఎలా పెంపొందించు కోవాలో సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గణిత నమూనాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చౌకి సుధా మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై మరింత ఆసక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి ఇంజినీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సహకారసంఘ ఇంచార్జి అధికారిగా నిజాముద్దీన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (22) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపట్నం సంఘానికి పర్సన్ ఇంచార్జిగా నీయమితులైన యమ్.డి నిజాముద్దీన్ సీనియర్ ఇన్స్పెక్టర్, పర్సనల్ ఇన్చార్జిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నిజాముద్దీన్‌ను సంఘ కార్యదర్శి శాలువతో సన్మానించి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 22 :** కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సల్మా ఆధ్వర్యంలో దొడ రంజిత్ రెడ్డి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా గణేష్ ఉప సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయగా,వార్డు సభ్యులుగా మల్లవ లత,రాజవ్వ, గంగవ్వ, సుగుణ,బాలు,సురేష్,మహేష్,సురేష్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుచరిత్,బీజేపీ నాయకులు,ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణ చైతన్య ఎన్నిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 22 :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య ఎన్నిక కావడం హర్షణీయమని పలువురు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యంత కీలకమైన ఈ బాధ్యతకు ఆయన ఎంపిక కావడం కోరుట్ల పట్టణానికి గర్వకారణంగా మారింది.రెవెన్యూ శాఖలో సమర్థవంతమైన సేవలందించడంలో, ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న అధికారిగా కృష్ణ చైతన్యకు మంచి గుర్తింపు ఉందని సహచరులు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడంతో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా పోరాడతారనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ అధికారులు,ఉద్యోగ సంఘ నాయకులు కృష్ణ చైతన్యకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన పదవీకాలం విజయ వంతంగా కొనసాగాలని, రెవెన్యూ శాఖకు మరింత మంచి పేరు తీసుకు రావాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్ ఆకాంక్షించారు.

# రామ,రాజ,గోపాలుని పట్టాభిషేకం

**చురకలు విలేకరి బీర్‌పూర్ డిసెంబర్ 22 :** బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామం లో గ్రామస్థులు చెపుతున్న విషయం ఇది.35 సంవత్సరాలక్రితం తుంగూర్ గ్రామ సర్పంచి గా 1987 నుండి ఏడు సంవత్సరాల పాటు అభివృద్ధి చేశారని తదనంతరం ఎంపిటిసిగా గెల్చి అప్పుడు కొందరు చేసిన ఇబ్బందుల వలన కొండత ఆవేదనతో విదేశాలకువలస వెళ్లాడని.ఆలా వెళ్లిన అయన కన్నతల్లి లాంటి ఊరుమీద ప్రేమ అయనపై గ్రామస్తులు.పెట్టకున్న అభిమాననికి.గ్రామంలోఎంతో మంది నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు.సహాయ సహకారలు.ఇళ్ళు కట్టుకొవడనికి స్వంతస్థలాలు లేనివారికి తనే స్వాంతగా ఒక కాలనినే నిర్మించాడని.ఎస్సికాలనీ వారికి తనస్వంత భూములను పంచాడని అప్పట్లో అంతే కాకుండా తను గ్రామా రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్న.బడికి స్థలం,గుడి అభివృద్ధికి కృషి చేసిన మహెూన్నత మైనవ్యక్తి.రాజగోపాల్ రావు ఆని అప్పటి



రోజుల్లో అయన సర్పంచ్ గా ఉన్నపుడు బడిలో పాఠాలు బోదించడానికి టీచర్లు లేకుంటె తనకు సమయం ఉన్నపుడల్లా ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలు చెప్పిన"ఏకైక నాయకుడు ఇతనేఅని ఆతరం పెద్దలు చెప్తున్నరు.అప్పటి రోజుల నుండి ఈరోజు వరకు ఆయన చేసిన మంచిని గుర్తుంచుకొని గ్రామ స్థులంత ఆతరం నుండి పెద్దలు. ఈతారంవరకు ఉన్నవారంత పార్టీ లకు అతీతంగ అందరు కల్సికట్టుగా భారీమెజార్టీతో ఈ ఎన్నికలలో ఆయనను గెలించుకున్నమని.అందుకే అప్పటికి శ్రీరామపట్టాభిషేకం.చెవులతో వినడమేకాని. చూడలేము.కాని ఇప్పటి రామరాజ గోపాలుని పట్టాభిషేకం కానులార చూస్తూన్నాం అని అయన గ్రామస్తులు ప్రమాణ శ్రీకారం రోజున వర్ణింస్తూ ముచటిస్తున్నారు.సందర్భంగా రాజగోపాల్ రావు మాట్లాడుతు ఆరోజుల్లో గ్రామానికి ఏలాంటి నిధులు లేని సమయంలోనే గ్రామం కోసం ఎంతో కష్టపడ్డనని.ఇన్నిరోజులు గ్రామానికి దూరంగఉన్న ప్రజాసేవలో పాల్గొన్నానని.ఈ ఇరవై సంవత్సరాల నుండి గ్రామానికి నిధులు మంజూరైనా గ్రామంభివృద్ధి వైపుకు వెళ్లకపోవటం చూసి తట్టుకోలేక ఈ పోయానని అందుకే ఈసారి నాంనేషన్ వేశానని గతంలో ప్రజలందరిని కన్నబిడ్డలుగా చూసుకున్నానని. ఈ వయసులో గ్రామానికి మరింత సేవచేసె అదృష్టం ఇచ్చిన గ్రామస్థులకు ఎప్పటికి రుణపడిఉంటాను అంటున్నారు.సర్పంచ్ అంటే ఏంటోఈ తరం వారికి.నాలుగు తరాలకు గుర్తేండేలా చేస్తాను అని ఈ సందర్భంగా రాజగోపాల్ రావు చెప్తున్నారు.మరియు సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు.తనను బలపర్చినవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమం వేద పురోహితుల శాస్త్రంగా జరిగింది.ఈకార్యక్రమం లోను నూతన సర్పంచు,ఉపసర్పంచ్, వర్డ్ సభ్యులు దోసారపు.బుచ్చన్న, ఓగుల.అజయ్,మరియు మాజీ ప్రతి నిధులు,పురో హితులు ఒద్ధిపర్తి, మధు బాబు,ఒద్ది పర్తి సంతోష్, అర్షకోట, అరుణ్.(బంటి),మరియు శివాలయం పురోహితులు(ధర్మపురివస్తవ్యా యులు, దామోదర్రావు,రైతులు, యువకులు, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపుతో.. కౌలుదారు,పట్టేదారుల ఆందోళన

**-బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు**

**చురకలు విలేకరి,రాయికల్, డిసెంబర్ 22 :** స్థానికసంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపుతో కాంగ్రెస్ కౌలుదారు,పట్టేదారులు ఆందోళన చెందారాని బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో బిజెపి పార్టీ మండల స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ గా



గెలిచిన బిజెపి అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీలో చేరాలని మభ్య పెట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీలు మారినట్టు కాదని ప్రజాప్రతితులను కలవాలని ఉద్దేశంతో మాత్రమే కలిశారని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మోర పెల్లి సత్యనారాయణ రావు, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల మహేష్,ప్రధాన కార్యదర్శులు కున్నారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,అల్లే నరసయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్మ నారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,మంగళారపు లక్ష్మీనారాయణ,పట్టణ నాయకులు మచ్చ నారాయణ,బోడుగం శ్రీకాంత్ రెడ్డి సామల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం







**చురకలు ప్రతినిధి,కోరుట్ల, డిసెంబర్ 22 :** కేరళ హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గణితంపై అవగాహన పెంపొందించేందుకు క్విజ్ పోటీలను నిర్వహించారు. అలాగే ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పాఠశాల ఆవరణలో ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సెలీన్ బారి మాట్లాడుతూ గణితంలో నైపుణ్యం సాధించాలంటే విద్యార్థులు రోజుకు కనీసం అరగంట నుంచి ఒక గంట వరకు గణితాన్ని అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ ఎం.ఎ. బారీ, పాఠశాల చైర్మన్ ఎం.ఏ. హాది, గణిత ఉపాధ్యాయుడు గంగాధర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నేహ, సిద్రా తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## కొలువు దీరిన కొత్త గ్రామ పంచాయతీ పాలకవర్గాలు



**చురకలు విలేకరి,మల్లాపూర్,డిసెంబర్ 22 :** మల్లాపూర్ మండలంలోని 23 గ్రామా పంచాయతీలో కొత్త పాలకవర్గాలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఆయా గ్రామాల్లోని నూతన పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు ప్రమాణ స్వీకారం వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచు, ఉపసర్పంచులను పాలకవర్గ సభ్యులు, అధికారులు శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు,పాలకవర్గ సభ్యులతో సమన్వయంతో కృషి చేసేందుకు కలిసి రావాలని కోరారు.వ్యక్తిగత కక్షలతో గ్రామాభివృద్ధి కుంటు పడుతుందని సమన్వయంతో గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఆయా కార్యక్రమాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు



**చురకలు విలేకరి,మల్లాపూర్, డిసెంబర్ 22 :** అక్రమంగా ఇసుకను రవాణా, నిల్వ చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ పేర్కొన్నారు. రమేశ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సాతారం వాగు నుంచి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 7 ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకొని స్థానిక పోలీస్టస్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ మాట్లాడుతు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా నిల్వ చేసిన జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 22 :** నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య సర్పంచుల ప్రమాణ స్వీకార మహెూత్సవానికి సోమవారం రాయికల్ కు రాగ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మాజీ సర్పంచ్ తంగేళ్ల రమేష్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నరసయ్య, బత్తిని భూమయ్య,షాకీర్,మొబిన్,రాకేష్,మండ రమేష్, రాజారెడ్డి, నరేష్,అశోక్, గోపాల్, రవీందర్,నాగరాజు,సాయి,శివ,రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కొలువుదీరిన నూతన సర్పంచ్‌లు

**-ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుగందుల నరసింహులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కొలువు దీరారు,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎలగందుల నరసింహులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో ఎంపీడీవో సత్తయ్య పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌లు నూతనంగా ఎన్నికైన సర్పంచు ఎలగందుల నరసింహులు,ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు,అనంతరం గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద శర్మ, బిట్కూరి వేణుగోపాల్ చార్యులు బిక్కూరి నవీన్ చార్యులు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచులు వద్నాల నరసయ్య,తోట ఆగయ్య, నేవూరి వెంకట్ రెడ్డి,సెస్సు డైరెక్టర్ వరుస కృష్ణ హరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాజీ జెడ్పీటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి కృష్ణారెడ్డి,డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి మీసం రాజం,పరశురాం గౌడ్ వివిధ కుల సంఘాల పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ ఎలగందుల నరసింహులును ఉప సర్పంచ్ బంధారపు బాల్రెడ్డిలను నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు.నారాయణపురం సర్పంచ్‌గా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, ఉప సర్పంచ్‌గా మధుసూదన్ రెడ్డి, హరిదాస్ నగర్ సర్పంచిగా సిర్రం నాగరాజు యాదవ్, ఫదిర సర్పంచిగా మణెమ్మ,వెంకటపురం సర్పంచిగా మేడిశెట్టి పద్మ బాలయ్య, అగ్రహారం గ్రామ సర్పంచిగా మామిండ్ల కిషన్,తిమ్మాపూర్ సర్పంచిగా అందే సుభాష్,గొల్లపల్లి గ్రామ సర్పంచిగా కొండా రమేష్ గౌడ్, రాచర్ల బొప్పాపూర్ గ్రామ సర్పంచిగా ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి,బండ లింగంపల్లి గ్రామ సర్పంచిగా బాలరాజు నర్సాగౌడ్,లు ప్రమాణ స్వీకారం చేశారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారం

**-గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 22 :** వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు నర్సింగాపూర్ జడల రమేష్,రెడ్డిపల్లి కర్ర విజయ, లస్మక్క పల్లి గేల్లు శ్రీనివాస్ యాదవ్, కోర్కల్ పూదరి రమ్యకృష్ణ, శ్రీరాముల పేట మ్యడగోని తిరుపతి గౌడ్, బ్రాహ్మణపల్లి మండల కుమారస్వామి, వీణవంక దాసారపు సరోజన,కొండపాక దాట్ల వీరస్వామి,పోతిరెడ్డిపల్లి గజ్జల మొగిలయ్య,చల్లూరు రామిడి సంపత్ రెడ్డి,హిమ్మత్ నగర్ జడల శ్రీకాంత్ తో పాటు అన్ని గ్రామాలలో సర్పంచులు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.గ్రామాల్లోని సమస్యలను, హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని పేర్కొన్నారు. గ్రామం లోని అందరితో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు,వార్డ్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 22 :** మంథని నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేద్దామని మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్ అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గ కమాన్ పూర్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గ కార్యదర్శి పూరెల్ల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. బహుజన్ సమాజ్ పార్టీని గ్రామస్థాయిలో కమిటీల నిర్మాణం రాబోవు ఎంపీటీసీ,జడ్పీటిసి ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలుపుట కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఈ కార్యక్రమంలో చర్చించుకోవడం జరిగినది. బహుజన్ సమాజ్ పార్టీ ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అనే నినాదంతో యూపీలో సఫలీకృతమై భారత దేశ వ్యాప్తంగా అదే నినాదంతో భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా నడుస్తున్న ఏకైక పార్టీ అని వారన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్ రొంపికుంట సెక్టార్ అధ్యక్షులు గజ్జల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట సర్పంచ్‌ను సన్మానించిన డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన మల్లు గారి నర్సయ్య సార్‌ను ఆదివారం ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి సత్యనారాయణ స్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి 2500 అత్యధిక మెజార్టీ సాధించి గెలుపొందిన మల్లు గారి పద్మ నరసయ్య సారును డాక్టర్ జి సత్యనారాయణ స్వామి ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.అనంతరం ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి,జర్నలిస్టు శ్యామంతుల అనిల్ శాలువాలతో నరసయ్య సార్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**-విద్యార్థులకు రంగోలి,ఉపన్యాస పోటీ,క్విజ్ కాంపిటీషన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ రాచర్ల గొల్లపల్లిలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన శ్రీనివాస రామానుజన్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రంగోలి పోటీ, ఉపన్యాస పోటీ,క్విజ్ కాంపిటీషన్ నిర్వహించినారు.రామానుజన్ గారి గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.మురళీధర్ గారు బహుమతులు అందజేశారు.

## సింగసముద్రం కాలువ గండిని పరిశీలించిన సర్పంచ్, పాలకవర్గం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** సింగ సముద్రం ప్రధాన కాలువకుపడిన గండిని ఎల్లారెడ్డిపేట నూతన సర్పంచ్ ఎలగందుల నర్సింలు ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరమే అక్కడికి వెళ్లి పరిశీలించి రైతులతో శభాష్ అనిపించుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్ల పేట గంగమ్మ గుడి వద్ద నుండి ఎల్లారెడ్డిపేట ఆయకట్టుకు వచ్చే ప్రధాన కాల్వకు గండి ఏర్పడి నీరంతా వృధాగా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో మీకు మేమున్నాం అనే విధంగా ఇవాళ ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ ఎలగందుల నరసింహులు,ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి గండి పడిన చోటుకు వెళ్లి పరిశీలించారు.రేపు ఆయకట్టు రైతులతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశమై దాని గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సర్పంచ్ ఎలగందుల నరసింహులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పాత్రికేయునికి గాయాలు



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ డిసెంబర్ 22 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి.ఆదివారం రాత్రి కమాన్ పూర్ నుండి జూలపల్లికి ఇంటికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం సాయి శంకర్కు గట్టిగా ఢీకొంది.దీంతో అతని కాలు విరుగగా దీనితోపాటు చేతికి తీవ్ర గాయాలయ్యాయి.అతన్ని రాత్రికి రాత్రే కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,తమ వాహనంలో కరీంనగర్కు తీసుకెళ్లారు. అతనితోపాటు బిజెపి నాయకుడు బర్ల సదయ్యలు కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతనిని మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు బుర్ర సంపత్ గౌడ్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్,బొజ్జ సతీష్ పరామర్శించారు.

# సర్పంచులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొంది సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులను ఉప సర్పంచులను వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాలకు వెళ్లి శాలువలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. అక్కపెల్లి సర్పంచ్‌గా గెలుపొందిన స్రవంతి బాబును పాలకవర్గాన్ని, అల్మాస్పూర్ సర్పంచిగా గెలుపొందిన నాగెల్లి వెంకటరెడ్డిని ఉప సర్పంచ్ వార్డు సభ్యులను,రాజన్నపేట సర్పంచిగా గెలుపొందిన బాపురెడ్డిని పాలక వర్గాన్ని



నారాయణపురం సర్పంచ్‌గా గెలుపొందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్యను పాలక వర్గాన్ని హారిదాస్ నగర్ సర్పంచిగా గెలుపొందిన సిర్రం నాగరాజు యాదవును పాలక వర్గాన్ని,అగ్రహారం సర్పంచ్‌గా గెలుపొందిన మామిళ్ల కిషన్ ను పాలక వర్గాన్ని,గుండారం సర్పంచ్ ను పాలక వర్గానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి వెంకట్రెడ్డి, గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు,నాయకులు బండారి బాల్ రెడ్డి,మెండే శ్రీనివాస్ యాదవ్, ఎరుపుల శ్రీనివాస్,చెటుకూరి కృష్ణమూర్తి గౌడ్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, కొనేటి శ్రీనివాస్,ఇలియాస్ బాబా, గోలి పెల్లి ప్రతాప్ రెడ్డిలు శాలువాలు కప్పి ఘణంగా సన్మానించి అభినందించారు. ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సందడిగా సర్పంచుల బాధ్యతల స్వీకారం

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, డిసెంబర్ 22 :** హుజురాబాద్ మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో కొత్త సర్పంచుల,ఉప సర్పంచుల,వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవాలు సోమవారం జరిగాయి.దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వారి మద్దతు దార్ల గ్రామస్తుల సందడి కనిపించింది.పంచాయతీ కార్యాలయాల వద్దకు కొత్త సర్పంచులు వార్డు సభ్యులు ర్యాలీగా,డప్పు చప్పుళ్లతో నినాదాలతో తరలివచ్చారు.ప్రమాణ స్వీకారం అనంతరం మిఠాయిలు పంచారు. బాణా సంచా కాల్చారు.కొత్త సర్పంచులను,కార్యవర్గాలను అభినందించారు. ఆయా మండల స్థాయి నాయకులు గ్రామాల్లో జరిగిన ప్రమాణ స్వీకారాలకు హాజరయ్యారు.వెంకట్రావుపల్లి సర్పంచిగా పత్తి అనిత,రాజపల్లి కట్కూరి మల్లారెడ్డి తుమ్మనపల్లి- అన్నాడి మాధవి, సిర్సపల్లి- పోల్సాని రామారావు, సింగపూర్ కాల్వ సంపత్,ఇందిరానగర్-కోడిగూటి కిరణ్,రంగాపూర్-కుంట అరుణ,రాంపూర్-ముషం సంగీత, పోతిరెడ్డిపేట-మంతెన సుమలత, పెద్దపాపయ్యపల్లి-కత్తుల రాజు, మందాడి పల్లి-వేల్పుల విజయ, కాట్రపల్లి-పెరుమాండ్ల హైమ, కనుకులగిద్ద-మొలుగు సంధ్యారాణి, కందుగుల-ముప్పు మహేష్, జూపాక - తాళ్లపల్లి స్వప్న, ధర్మరాజుపల్లి, కందాల శ్రీలత, చిన్నపాపయ్యపల్లి చల్లూరి చిరంజీవి, చెల్పూరు - వనతడుపుల కస్తూరి, బొత్తలపల్లి - భాషాబోయిన శ్రీనివాస్, అంబేద్కర్ నగర్ - ఇమ్మడి దయాకర్ ప్రమాణ స్వీకారం చేసారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత ప్రణవ్ కొత్త సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కంఫర్ట్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 22 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో శ్రీనివాస రామనుజన్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లడుతూ 20 వ శతాబ్దంలో ప్రపంచ మేధావుల్లో ప్రసిద్ధి గాంచిన గణిత మేధావులో ఒకరిగా గుర్తింపు పొందిన భారతీయుడిగా రామనుజన్ గారికి దక్కిందన్నారు. పాఠశాలలో రామనుజన్ సంఖ్యగా గుర్తింపు పొందిన నంబర్ 1729 ఆకారంలో విద్యార్థులు కూర్చొని అర్పించారు. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠశాలలో గణితం భోదించే ఉపాధ్యాయులు రవీందర్, శరణ్య, స్పందన గార్లకు సన్మానం చేయడం జరిగింది. గణితంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేయడం.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, సౌమ్య, కుమార్, పర్వీన్ వహీదా, మౌనిక,



సంధ్య, జ్యోత్స్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, షహనాజ్ బేగం, చంద్రలేఖ, మౌనికలు పిల్లలు పాల్గొన్నారు.

### ప్రజలసమక్షంలో కాకుండా

# కార్యాలయంలోనే సిగ్రేట్‌గా ప్రమాణస్వీకారం

### -కార్యదర్శిపై మండిపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 22 :** ఎల్లారెడ్డి పేట మండలం రాజన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన బాపురెడ్డిని ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో పంచాయతీ కార్యదర్శి గ్రామప్రజల సమక్షంలో కాకుండా గ్రామ ఫంచాయితీ కార్యాలయంలో సిగ్రేట్‌గా సోమవారం ఎక్కడలేని విదంగా ప్రమాణస్వీకారం చేయించాడు.




ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో అధికారులు పండుగ వాతావరణంలో ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారాలు చేయించగా రాజన్నపేటలో అందుకు విరుద్దంగా ఎక్కడలేని విదంగా ప్రజలను ఏవరిని కూడా గ్రామ పంచాయతీ కార్యాలయం లోకి ఆనుమతించకుండా నిర్భందగా సర్పంచ్ బాపురెడ్డితో ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో నే సిగ్రేట్‌గా పంచాయతీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించాడు.ప్రమాణ స్వీకారం అనంతరం కలుసుకోవడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈ విషయం తెలిసి పంచాయతీ కార్యదర్శి పై మండిపడ్డారు.ఈ విషయాన్ని ఎంపీడీవో పంచాయతీ అధికారికి చెరవాణి ద్వారా రాజన్నపేట పంచాయతీ కార్యదర్శి చేసిన నిర్వాహకంపై ఫిర్యాదు చేశారు, ఆయన పై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి వెంకట్రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డిలు డిమాండ్ చేశారు.

## నేడు హుజురాబాద్లో మాజీ ప్రధాని పివి వర్ధంతి

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ డిసెంబర్ 22 :** మాజీ ప్రధాని, స్థిత ప్రజ్ఞ, ఆర్థిక సంస్కరణల పితామహుడు దివంగత పాములపర్తి వెంకట నరసింహారావు వర్ధంతి మంగళవారం హుజురాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు పివి సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి డా. విష్ణుదాసు గోపాలరావు తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టణంలోని హుస్నాబాద్ క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల ప్రతిష్టించిన పీవీ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు పీవీకి నివాళులర్పించడం జరుగుతుందన్నారు.పివి అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అయన విజ్ఞప్తి చేసారు.

## కొలువుదీరిన కొత్త పాలకవర్గం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 22 :** కమాన్‌పూర్ మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరారు. ఇందులో రంగు సత్యనారాయణ గౌడ్, కమాన్ పూర్, పోల్ దాసరి వనిత జూలపల్లి,జంగిలిపోచాలు, గుండారం బొంగుని సదయ్య గౌడ్ పేరా పల్లి , షీలారపు మల్లయ్య, గొల్ల పల్లి గుమ్మడి శ్రీనివాస్, పంపి కుంట పొన్నగంటి కుమార్, నాగారం, బంగారు కళ్యాణి సిద్ది పల్లె, పల్లె మాధవి పెంచికలపేట గ్రామా గ్రామాల్లో వీళ్ళతో పాటు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఆయా వేడుకల్లో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి సింగల్ విండో మాజీ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్, లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, తోపాటు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, సాగి శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్-IIకి బిపిఎల్ లెడ్ టివి వితరణచేసిన కొంపల్లి జాన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 22 :** ఎల్లారెడ్డి పేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-IIకి 11,000వేల రూపాయల విలువ గల బిపిఎల్ లెడ్ టివి వితరణచేసి కొంపల్లి జాన్ పలువురికి ఆదర్శంగా నిలిచారు.అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్న పిల్లలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను చూపించడానికి 11,000/-విలువ గల టివిని బహూకరించారు.ఈ సందర్భంగా జాన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడ్ టీచర్లు ఉచ్చిడి కిరణ్మయి, బైకవేని వాణి పాల్గొన్నారు.

## బ్లాక్ బెల్టు సాధించిన మ్యాన విశ్వక్

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 22 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మ్యాన విశ్వక్ అనే విద్యార్థి అండర్ 17 తైక్వాండో పోటీల్లో బ్లాక్ సాధించి ప్రతిభ కనబర్చాడు. సోమవారం విశ్వక్కు కోచ్ న్యావనంది రమేష్, గ్రామస్తులు అభినందించారు.



# నాగులపేట గ్రామ సర్పంచ్‌గా గంగజల భాస్కర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 22 :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ రాజ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులపేట గ్రామ సర్పంచ్‌గా గంగజల భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్‌గా జక్కుల మల్లేశం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వార్డు సభ్యులుగా బలుసు రాజి రెడ్డి, మంతెన అశోక్, మంతెన రాజేష్, బోరుమల్ల లక్ష్మి, సింగిరెడ్డి నవీన్ రెడ్డి, బోదుకం కవిత, బోదుకం లలిత, కరిపే లింగం, సంగ నర్సు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగజల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, నాగులపేట గ్రామాన్ని ప్రజల సహకారంతో, గ్రామ పాలకవర్గ సభ్యుల తోడ్పాటుతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానని, ఇందుకు గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేయాలి

**-పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల డిసెంబర్ 22 :** కేంద్రప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టి.పి.సి.ఏ.సంఘ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ పక్షోత్సావాల సందర్భంగా పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలనే డిమాండ్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో , గౌరవ భృతి గా రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని పదేళ్లుగా ప్రధానమంత్రి తో పాటు ,కేంద్ర ఆర్థికమంత్రికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో వినతిపత్రాలు పంపిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్పుల ప్రకాష్ రావు, ఎమ్.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కె.సత్యనారాయణ,బొబ్బటి కరుణ,కట్ట గంగాదర్, కోరుట్ల అధ్యక్షుడుపబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు కె.మురళి,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**- సమస్యల పరిష్కారానికి సర్పంచులే వారదులు**

**-కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 22 :** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు గ్రామాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మార్కు కనపించే విధంగా పాలన కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ పేర్కొన్నారు.. సోమవారం కరీంనగర్ నియోజకవర్గంలోని చేకుర్తి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన భాషవేణి సరోజన మల్లేశం మరియు ఎలగందుల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన నిమ్మల అంజయ్య ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రభుత్వానికి సర్పంచులే వారధులని వెల్లడించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని.. పంచాయతీల అభివృద్ధికి అవసరమైన నిధులకోసం సర్పంచులు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. పల్లెల్లో ఆదర్శవంతమైన పాలన కొనసాగించాలని పిలుపునిచ్చారు.



### జూపాక, హుజురాబాద్ సింగిల్ విండో

# స్పెషల్ ఆఫీసర్‌గా జలలొద్దీన్ అక్బర్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ డిసెంబర్ 22 :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యకవర్గాలను ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు వాటికి స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ఈ మేరకు హుజురాబాద్, జూపాక సింగిల్ విండోలకు సహాయ సహకార శాఖ రిజిస్ట్రార్ జలాలొద్దీన్ అక్బర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ రైతులు సంఘం పరంగా ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని అన్నారు. అక్బర్ హుజురాబాద్ పూర్వవిద్యార్థి కావడం గమనార్హం. అక్బర్ తండ్రి దివంగత నిజాముద్దీన్ స్థానిక ప్రభుత్వ హై స్కూల్ లో క్రాఫ్ట్ ఉపాధ్యాయునిగా పనిచేసారు.

## ప్రమాణస్వీకారం చేసిన నూతన పాలకవర్గాలు



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 22 :** బీర్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన పాలకవర్గాలు కోలువుదీరాయి. ఈ సందర్భంగా పంచాయితి కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. బీర్ పూర్ సర్పంచ్ గా ఎనుమట్ల హరీష్, నర్సింహులపల్లె సర్పంచ్ గా ఎడ్ల సృజన, తుంగూర్ సర్పంచ్ గా రాజ గోపాల్ రావు, కొల్వాయి సర్పంచ్ గా రంగు లక్ష్మన్, రేఖుల పెల్లి సర్పంచ్ గా కోనపెల్లి శేకర్, కోమన్ పెల్లి సర్పంచ్ గా సీపతి స్వాతి, కందెన కుంట సర్పంచ్ గా కొమిరె నర్సయ్య, చిన్న కొల్వాయి సర్పంచ్ గా గంగవ్వ, తాల్లధర్మారం సర్పంచ్ గా సల్ల వినోద, కమ్మునూర్ తోట శ్రీనివాస్, చిత్రవేణి గూడెం సర్పంచ్ గా చిక్రం మారుతి, మంగెళ గోండు గూడెం సర్పంచ్ గా దీప కల్పనా, మంగెల బనుక సతీష్, రంగా సాగర్ బోడ సాగర్, చెర్లపెల్లి మసీదు తిరుపతి, కండ్లపెల్లి తోగిటి సత్తెవ్వ, ఇందిరా నగర్ పూదూరి శ్రీలత లతో పంచాయితి కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయిచారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు బాధ్యతలు అప్పగించారు.

## తొలి సంతకం కేశాపూర్ ఆడబిడ్డ పెళ్లికి రూ 5016 కానుక



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 22 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేశాపుర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బోనగిరి స్వాతి తమ పాలక వర్గంతో కార్య దర్శి రాణి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని కొత్తగా వచ్చిన పాలకులు అన్నారు. నేటి నుంచి గ్రామంలో ఏ ఇంటి ఆడబిడ్డ వివాహం జరిగినా బోనగిరి కట్నం గా రూ.5016/- అందిస్తామని స్వాతి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బజన్నోల శ్రీధర్ ,వార్డుల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డును అభినందించిన జిల్లా ఎస్పీ




**చురకలు విలేకరి,జగిత్యాల,డిసెంబర్ 22 :** జగిత్యాల పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆదివారం సిపిఆర్ చేసి ఓ వృద్ధుని ప్రాణాలు కాపాడిన హెూంగార్డు చంద్రశేఖర్ ను సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యాలయంలో హెూంగార్డు చంద్రశేఖరు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువాతో సన్మానించి రివార్డును అందించారు.

# గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం

**-కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు**
**-పెగడపల్లి మండలంలో నూతన గ్రామ సర్పంచుల ప్రమాణ స్వీకారం**
**-నూతన పాలకవర్గాలకు అభినందనల సన్మానం**



**చురకలు విలేకరి పెగడపల్లి, డిసెంబర్ 22 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. పెగడపల్లి మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఒరుగల అరుణ - శ్రీనివాస్, బతికపల్లి గ్రామంలో ముంజ మహేశ్వరి - మధుకర్ గౌడ్, మద్దులపల్లి గ్రామంలో వెల్మ బలరాం రెడ్డి, నందగిరి గ్రామంలో ధనియాల రజిత - సురేష్, ఐతుపల్లి గ్రామంలో మ్యాకల అంజమ్మ - మల్లయ్య యాదవ్, దోమలకుంట గ్రామంలో బండారి మణెమ్మ - శ్రీనివాస్, మ్యాకవెంకయ్య పల్లి గ్రామంలో జీల రాకేష్ యాదవ్, ఏడుమోటల పల్లి గ్రామంలో మేక శ్రావణి - సుధాకర్ రెడ్డి, రాజారాం పల్లి గ్రామంలో ఇస్లావత్ రమేష్ నాయక్, నరసింహుని పేట గ్రామంలో సంధి రాజమణి-మల్లారెడ్డి, రాములపల్లి గ్రామంలో అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, వెంగలాయి పేట గ్రామంలో మోకినపల్లి గోపాల్, ఎల్లాపూర్ గ్రామంలో పులి రాజేశం, రాంభద్రుని పల్లి గ్రామంలో కాశవేణి కుమార్, శాలపల్లి గ్రామంలో కాప్రవేణి చామంతి - నవీన్, లింగాపూర్ గ్రామంలో కాశెట్టి వీరేశం, ఆరవెల్లి గ్రామంలో ఉప్పులంచ భవాని - లక్ష్మణ్, నంచర్ల గ్రామంలో కుంటాల వనజ - శ్రీనివాస్, దీకొండ గ్రామంలో నామ సురేందర్ రావు, ల్యాగలమర్రి గ్రామంలో ఎల్కటూరి రవి, కీసరటపల్లి గ్రామంలో రాచకొండ ఆనంద్ కుమార్, నామాపూర్ గ్రామంలో ఆసంపల్లి రజిత - రమణాకర్ సర్పంచులుగా గ్రామ పంచాయతీలలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయితీల వద్ద పంచాయతీ కార్యదర్శులు నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాలకు అభినందనలు తెలియజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాలు మాట్లాడుతూ ... గ్రామాలను అభివృద్ధి పథంలో నడపుతామని, గ్రామ అభివృద్ధిని కాంక్షించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు తావు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఐ వందేండ్ల పండుగను జయప్రదం చేయండి

**-కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి**
**-సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22 :** డిసెంబర్ 26 కి సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని 100 సంవత్సరాల దినోత్సవం రోజు కరీంనగర్ నగరంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి వందేళ్ల సిపిఐ త్యాగాలు విజయాలను, ప్రజలకు తెలియజేయాలని, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకుసిపిఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున సిపిఐ కరీంనగర్ నగర కౌన్సిల్ సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర, భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఘనమైన చరిత్ర ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎవరు పోటీ ఉండరు అనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం పోరాట ఉద్యమ చరిత్ర వక్రీకరిస్తుందని ఆయన ఆరోపించారు.సిపిఐ పార్టీ పుట్టి 100 సంవత్సరాల అయిందని ఇది దేశంలో పోరాటం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదని అన్నారు.బిజెపి పాలకులు కాంగ్రెస్ కి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను గొప్పగా చెప్పుకుంటుందని వల్లభాయ్ వల్లనే హైదరాబాద్ విలీనం అయ్యిందని చరిత్ర వక్రీకరిస్తుందని విమర్శించారు. మద్దు మోయినుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి రావినారాయణరెడ్డి సాయుధ పోరాటానికి పిలిపిచ్చారని అప్పటికీ పదిలక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు ప్రజలకు పంపిణీ చేశారని దీంతో హైదరాబాద్ కమ్యూనిస్టుల వసం అవుతుందనే భయంతోనే హైదరాబాదులో విలీనానికి ఒప్పందం జరిగిందని వారు గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరిట దేశంలో మారణ హోమం సాగిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామిక హక్కులు, జీవనోపాదులు,గౌరవ జీవితానికి ఉన్న హామీని అణిచివేస్తుండడంపై రాజి లేని పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.భారత స్వాతంత్ర పోరాటం నుంచి ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, విద్యా,ఉద్యోగ, ఉపాధి, గృహ సమస్యలపై విరోచిత పోరాటం చేసింది సిపిఐ అని దాని ఫలితంగానే అనేక చట్టాలను హక్కులను సాధించుకున్నామని అందుకే కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. దామాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలని అలా చేస్తే కమ్యూనిస్టులకు రావాల్సిన ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ బ్యాంకుల జాతీయకరణ చేశారని ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేశారని కానీ మోదీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటి కరణ, కార్పొరేట్ ల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్రం వ్యవసాయ కార్మికుల రుణాలను ఎందుకు మాఫీ చేయడం లేదని నిలదీశారు. కరీంనగర్ నగరంలో కమ్యూనిస్టు పార్టీకి కార్పొరేటర్ లేక పోయినప్పటికీ పేదల భూమి పంపిణీ చేపట్టిందని, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పించిందని, గుర్తు చేశారు. పేద ప్రజల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర సిపిఐ కి కరీంనగర్ లో ఉందన్నారు. భవిష్యత్తులో సిపిఐ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని మతోన్మాద బీజేపీ కి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం, చెంచల మురళి, కసి బోసుల సంతోష చారి, మాడిశెట్టి అరవింద్, సత్యనారాయణ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్ 22 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తుర్కకాశి నగర్ గ్రామ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను తుర్కకాశీ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ జహంగీర్,సయ్యద్ అలీం,షేక్ ఇమామ్ ,సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువకుడు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 22 :** కోరుట్ల పట్టణానికి చెందిన ఓ గర్భిణీ మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని గర్భిణీ కుటుంబ సభ్యులు జగిత్యాలకు చెందిన యువకుడు సయ్యద్ ముదస్సిర్ అలీని రక్తదానం చేయాలని కోరారు. సోమవారం రాత్రి ముదస్సిర్ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. ముదస్సిర్‌ను పలువురు అభినందించారు.

## పాలకవర్గాన్ని
# సన్మానించిన మాజీ జెడ్పిటిసి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 22 :** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ఉపసర్పంచ్ మేకల సునీత శ్రీశైలం యాదవ్ వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని పూలమాల తో శాలువాల తో ఘనంగా సన్మానించిన మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ మాజీ పిఏసిఎస్వై స్ చైర్మన్ ఎలువాక కొమురయ్య ఈ కార్యక్రమం లో ముఖ్య అతితులు గా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం తదితరులు సర్పంచ్ ను ఉపసర్పంచ్ ను వార్డు సభ్యులను అభినందించారు.